teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## ప్రముఖ కళాకారుడు జగదీష్ మిట్టల్ మృతి

మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం

ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ 02



ములుగు | సంపుటి : 03 | సంచిక : 246 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 8 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



2లో

## హైకోర్టుల సీజేల బదిలీకి కేంద్రానికి సిఫారసు

తెలంగాణ, బాంబే హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది.

2లో

పండుగకు ఊరెళ్తున్నారా..

## తెలంగాణ పోలీస్ ట్వీట్

సంక్రాంతి పండుగ సందర్భంగా "దోపిడిలపై" ప్రజలకు జాగ్రత్తలు

# రాష్ట్రంలో సంక్రాంతి సందడి



### సెలవులపై క్లారిటీ రావడంతో పల్లెబాటలో జనం

### జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులుగా ప్రకటన

సంక్రాంతి సందడి మొదలైంది. ఇప్పటికే సెలవులపై క్లారిటీ రావడంతో జనం పల్లెబాట పట్టారు. సంక్రాంతి సెలవులపై పాఠశాలలకు సంబంధించి ఏపీ, తెలంగాణలో క్లారిటీ వచ్చేసింది. ఇరు ప్రభుత్వాలు సంక్రాంతి సెలవులను ప్రకటించాయి.

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తాజాగా ఇంటర్ కాలేజీలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 11 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించింది. వరసగా ఆరు రోజులు జూనియర్ కాలేజీలకు హాలిడేస్ ప్రకటిస్తూ తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించింది. కాగా పాఠశాలలకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

మిగతా 2 లో





## ఫార్ములా -ఈ రేసు కేసు గంటకో మలుపు

### ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్ కు హైకోర్టులో చుక్కెదురు

### విచారణను వేగవంతం చేసిన ఏసీబీ అధికారులు

తెలంగాణ ఫార్ములా -ఈ రేసు కేసు గంటకో మలుపు తిరుగుతుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్ కు ఈ రో హైకోర్టులో చుక్కెదురు కాగా ఏసీబీ అధికారులు తమ విచారణను వేగవంతం చేశారు.

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ఈ క్రమంలో గ్రీన్ కో సంస్థలపై వరుస దాడులు చేసి సోదాలు నిర్వహించింది. అయితే ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించేందుకు తన న్యాయవాదులతో చర్చిస్తున్న సమయంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ

మిగతా 2 లో

## ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

అధికారులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి ఆదేశాలు

ఉద్యోగులకు టెక్నాలజీ ఫోటో కెమెరాల అందజేత





# బీజేపీ Vs కాంగ్రెస్

బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణతో బీజేపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత


02

బీజేపీ ఆఫీసు వద్ద ఉద్రిక్తత.. సేమ్ "సీన్" రిపీట్


కోడిగుడ్లు, రాళ్లతో దాడి... తలుచుకుంటే రోడ్లపై తిరుగలేరు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి వార్నింగ్

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటన

ఒకే దశలో ఫిబ్రవరి 5న జరగనున్న ఎన్నికలు

వచ్చే నెల 8న ఓట్ల లెక్కింపు




న్యూ ఢిల్లీ, జనవరి 07 (తీన్మార్ న్యూస్): 70 మంది సభ్యుల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం మంగళవారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా, వచ్చే నెల 8న కౌంటింగ్ జరగనుంది. ఉత్తరప్రదేశ్‌లోని మిల్కీపూర్, తమిళనాడులోని ఈరోడ్ (తూర్పు) రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికలను ఎన్నికల

మిగతా 2 లో




## దేశంలో ఎక్కడ లేని ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ తెలంగాణలో

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రకటన

ఈ వాహనాలకు 100% పన్ను, ఫీజు మినహాయింపు ఉత్తర్వులు

న్యూ ఢిల్లీ, జనవరి 07 (తీన్మార్ న్యూస్): దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ తీసుకొచ్చిందని, హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) నగర పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరుతున్నాయన్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం డిల్లీలో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన జరుగుతున్న 42వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించారు. తెలంగాణ రవాణా శాఖ అమలు చేస్తున్న పాలసీలు తదితర అంశాలను మంత్రి వివరించారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధి

మిగతా 2 లో




## బుద్ధ భవన్‌లోని బీ బ్లాక్ లో హైడ్రా పోలీస్ స్టేషన్

ఏర్పాటు చేస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

ఇప్పటికే హైడ్రాకు విస్తృత అధికారులు కల్పిస్తూ గెజిట్ విడుదల

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం హైడ్రాకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ లోని బుద్ధ భవన్ లోని బీ బ్లాక్ లో హైడ్రా పోలీస్

మిగతా 2 లో

# వన్ ఇయర్ నుంచి టైం పాస్.. అన్నీ బయటికి వస్తాయ్

మంత్రి పొంగులేటి పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

ఓ కాంట్రాక్టర్ మంత్రి.. ఓ బ్రోకర్ ముఖ్యమంత్రి..? విమర్శలు




హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ కాంట్రాక్టర్ మంత్రి.. ఓ బ్రోకర్ ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. నందినగర్‌లోని తన నివాసంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కొత్తగా మంత్రి పదవి వచ్చింది.. ఆగబట్టులేకపోతున్నారు.. అన్నీ

మిగతా 2 లో



## కీ. శే మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి స్మారక చిహ్నం

ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

ప్రధాని నరేంద్రమోదీకి ప్రణబ్ ముఖర్జీ కూతురు ధన్యవాదాలు

న్యూ ఢిల్లీ, జనవరి 07 (తీన్మార్ న్యూస్): కీ.శే. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి రాష్ట్రీయ స్మృతి కాంప్లెక్స్‌లో స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్

మిగతా 2 లో

# బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): బీజేపీ వర్సెస్ కాంగ్రెస్.. మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్ నాంపల్లిలో హింసాత్మక ఘటనలు చెలరేగుతూనే ఉన్నాయి. ప్రియాంకగాంధీపై బీజేపీ నేత రమేష్ బిధూరి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ బీజేపీ ఆఫీసును మంగళవారం ఉదయం కాంగ్రెస్ కార్యకర్తలు ముట్టడించారు. కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణతో బీజేపీ ఆఫీస్ దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆ ఘటనలో పలువురికి గాయాలు కూడా అయ్యాయి. అనంతరం గాంధీభవన్ దగ్గర సేమ్ టూ సేమ్ అదే సీన్ రిపీట్ అయింది. కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ గాంధీభవన్‌ను బీజేపీ ముట్టడించింది. బారికేడ్లు తోసుకుని వెళ్లి గాంధీభవన్‌వైపు వెళ్లారు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు.. అక్కడ ఫ్లెక్సీలను చించి వేశారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. కాగా.. బీజేపీ కార్యాలయంపై దాడిని.. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు.. కాంగ్రెస్ నేతలు.. గూండాలతో కలిసివచ్చి రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై, బీజేపీ నేతలపై దాడులు చేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాళ్లు, కర్రలతో బీజేపీ నేతల తలలు పగలకొడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఎవరూ రోడ్ల మీద తిరగలేరని వార్నింగ్ ఇచ్చారు. తమ సహనాన్ని అసమర్థతగా భావించొద్దన్నారు. తాము కఠిన నిర్ణయాలు తీసుకోక ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని కిషన్ రెడ్డి సూచించారు.







## మహేష్ గౌడ్ సీరియస్

యూత్ కాంగ్రెస్ నాయకులపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్ అయ్యారు. నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలని సూచించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలు ఖండించాల్సినవే అని చెప్పారు. కానీ పార్టీ కార్యాలయంపై దాడికి దిగడం సరికాదన్నారు. బీజేపీ నేతల దాడి కూడా సరైంది కాదన్నారు. శాంతిభద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాలని సూచించారు.

## అసలేం జరిగిందంటే

ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే ఢిల్లీ రోడ్లను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా మారుస్తామంటూ రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఢిల్లీలోని కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఇదే అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఆమ్‌ఆద్మీ అభ్యర్థిగా ఢిల్లీ సీఎం ఆతిశీ బరిలోకి దిగారు. కాంగ్రెస్ నుంచి ఆల్కా లాంబా ఈ సెగ్మెంట్‌లో పోటీచేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంకాగాంధీని ఉద్దేశించి రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా, దుమారం మాత్రం తగ్గలేదు. ఈనేపథ్యంలోనే బీజేపీ ఆఫీసును ముట్టడించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించారు. ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారింది.

# రాష్ట్రంలో సంక్రాంతి సందడి



మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాలు సంక్రాంతి సెలవులను ఇప్పటికే ప్రకటించాయి. ఏపీలో 10 రోజులు, తెలంగాణలో 7 రోజులు సెలవులు ప్రకటించారు. తెలంగాణలో జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులుగా ప్రకటించింది ప్రభుత్వం. జనవరి 17 శుక్రవారంతో సెలవులు ముగుస్తాయని ప్రకటించింది. శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి.

# ఫార్ములా -ఈ రేసు కేసు గంటకో మలుపు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఫార్ములా-ఈ రేసు కేసుపై సుప్రీంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. అందులో ఒక వేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని ప్రభుత్వం తమ పిటిషన్‌లో కోరింది. ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టు లో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఆ పిటిషన్‌పై మంగళవారం మరోసారి జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ తుది తీర్పును వెలువరించింది. ఈ మేరకు కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ కొట్టి వేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. అయితే, తీర్పును వెల్లడిస్తున్న క్రమంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేయకూడదని ఆయన తరుపు అడ్వొకేట్ కొరగా ఇలాంటి పిటిషన్లలో అవన్నీ కుదరవని బెంచ్ స్పష్టం చేసింది. తాము ఈ విషయంలో ఏసీబీ వాదనలను పరిగణలోకి తీసుకున్నారని హైకోర్టు తెలిపింది.

# ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగులకు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను మంత్రి అందచేశారు. రాష్ట్రంలో జిల్లా, క్షేత్ర స్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందించడం వల్ల ఎప్పటికప్పుడు కార్యక్రమ ఫోటో వార్తలు మీడియాకు సులువుగా అందించవచ్చునని సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్ తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందచేస్తున్నామన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటాయని కమీషనర్ పేరొన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటు ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టుల సీజేల బదిలీకి కేంద్రానికి సిఫారసు




న్యూ ఢిల్లీ, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, బాంబే హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టు సీజేగా ఉన్న జస్టిస్ ఆలోక్ అరాధేను బాంబే హైకోర్టుకు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్‌ను దిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫారసు చేసింది. 2023 జులైలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఆలోక్ అరాధే నియమితులైన విషయం తెలిసిందే. అలాగే, పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ను సుప్రీంకోర్టు జడ్జిగా నియమించేందుకు సుప్రీంకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ఐదుగురు జడ్జిలతో కూడిన కొలీజియం సిఫారసు చేసింది. 2011 నవంబర్‌లో కేరళ హైకోర్టు జడ్జిగా నియమితులైన జస్టిస్ చంద్రన్ ఆ తర్వాత పట్నా హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. 2023 మార్చి 29 నుంచి అదే హోదాలో కొనసాగుతున్నారు. కొలీజియం సిఫారసును కేంద్రం ఆమోదిస్తే సుప్రీంకోర్టులో మొత్తం జడ్జిల సంఖ్య 33కి చేరుకోనుంది.

# పండుగకు ఊరెళ్తున్నారా.. తెలంగాణ పోలీస్ ట్వీట్

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): పండుగకు ఊరెళ్తున్నారా ఇలా చేయండి అని తెలంగాణ పోలీస్ ట్వీట్ చేసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా దోపిడిలపై అవగాహన కల్పిస్తూ ట్విట్టర్ వేదికగా ప్రజలకు జాగ్రత్తలు చెప్పింది. ఈ సందర్భంగా పెట్టిన పోస్టులో పండుగకు ఊరెళ్లేవారు జాగ్రత్త అని, సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసేకోండి అని సూచించింది. అలాగే సీసీ కెమెరాలు పని చేస్తున్నాయో లేదో సరిచూసుకోవాలని, యాప్ ద్వారా సీసీ టీవీలను తరచూ పరిశీలించాలని తెలిపింది. అంతేగాక ఇంట్లో లైట్లు వేసి వెళ్లాలని, తాళం వేసిన సంగతి తెలియకుండా కర్టెన్ వేయండి అని చెప్పింది. ఒక పక్కింటి వారికి సమాచారమివ్వండి అని, బంగారం, నగదు ఇంట్లో పెట్టకండి అని, బీరువా తాళాలు ఇంట్లో పెట్టొదని తెలంగాణ పోలీస్ సూచనలు చేసింది.

# కీ. శే మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి స్మారక చిహ్నం



మొదటి పేజీ తరువాయి

మంగళవారం నిర్ణయించింది. భారత్ రత్న ప్రణబ్ ముఖర్జీకి స్మారకం ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి ప్రణబ్ ముఖర్జీ కూతు-రు షర్మిష్ట ముఖర్జీ ధన్యవాదాలు తెలిపారు. తమ కుటుంబం అడగకుండానే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తన హృదయాన్ని తాకిందని పేర్కొన్నారు. అధికారిక గౌరవం కల్పించాలని కోరవద్దని బాబా (ప్రణబ్ ముఖర్జీ) చెప్పేవారు. కానీ, అధికారిక లాంఛనాలతో నిర్వహించాలి. నా తండ్రి గౌరవార్థం స్మారకం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నందుకు నేను ధన్యురాలిని. ప్రశంసించడానికి లేదా విమర్శించడానికి బాబా అతీతుడు. కానీ ఆయన కూతురుగా నా సంతోషాన్ని వెల్లడించడానికి ఈ పదాలు సరిపోవు అని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

# వన్ ఇయర్ నుంచి టైం పాస్.. అన్నీ బయటికి వస్తాయ్

మొదటి పేజీ తరువాయి

బయటకు వస్తాయి. ఎవరెవరి దగ్గర రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు గుంజుకుంటున్నారు.. ఎవరెవరి దగ్గర 30 నుంచి 40 శాతం భూములు రాయించుకుంటున్నాడు.. ప్రతి దానికి టైం వస్తది. వన్ ఇయర్ నుంచి టైం పాస్ చేస్తున్నారు. ఈ సన్నాసులతో మీకు కాలక్షేపం నడుస్తోంది.. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, జన్వాడ, డ్రగ్స్, హైడ్రా.. ఈ డ్రామాలు తప్ప రైతుభరోసా, 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఎక్కడ పోయాయి. ఇది ఆరంభం మాత్రమే మా మీద కేసులకు.. ఇంకా నాలుగేండ్లలో చాలా ఉంటాయి మాకు కూడా తెలుసు.. అన్నీ ఎదుర్కొంటాం.. రక్షణ కవచంలాగా న్యాయవస్థ ఉంది. ఇలాంటి దుర్మార్గుల పన్నాగాలను అడ్డుకోవడానికి అంబేద్కర్ న్యాయ వ్యవస్థ అందించారు. తప్పకుండా న్యాయవ్యవస్థ మీద గౌరవం, సంపూర్ణమైన విశ్వాసం ఉంది అని కేటీఆర్ తెలిపారు.

# బుద్ధ భవన్ లోని బీ బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్

మొదటి పేజీ తరువాయి

స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ప్రభుత్వం ఇప్పటికే హైడ్రాకు విస్తృత అధికారులు కల్పిస్తూ ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నగరంలో జలాశయాలు, ఇతర ఆస్తులను కాపాడేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని భావించి, హైడ్రాను ఏర్పాటు చేసింది. జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించి, కొత్తగా 374 బీ సెక్షన్ ను చేర్చింది. తాజాగా హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఏసీపీ స్థాయి అధికారిని, హైడ్రా పిఎస్ కు కావాల్సిన సిబ్బందిని కేటాయించాలని డిజిపికి ఉత్తర్వులు విడుదల చేసింది.




# ఢిల్లీ అసెంబ్లీ "ఎన్నికల" సంఘం షెడ్యూల్‌ను ప్రకటన

మొదటి పేజీ తరువాయి


సంఘం ప్రకటించింది. మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, ఢిల్లీ అసెంబ్లీకి జనవరి 10న నోటిఫికేషన్ విడుదలవుతుందని, నామినేషన్ వేసేందుకు ఈ నెల 17 చివరి తేదీ అని తెలిపారు. దేశ రాజధానిలో కోటి 55 లక్షల మంది ఓటర్ల కోసం 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కుమార్ తెలిపారు. ఈసారి ఢిల్లీ ఓటర్లు అధిక సంఖ్యలో ఓటు వేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈవీఎం ట్యాంపరింగ్, సాయంత్రం 5 గంటల తర్వాత ఓటర్ల సంఖ్య పెరగడం, కౌంటింగ్ ప్రక్రియ మందగించడం వంటి ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ ఖండించారు. ఈవీఎంలు ఫూల్‌ప్రూఫ్ డివైజ్‌లని, ఓటర్ల డేటాను మార్చడం అసాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఎన్నికలకు భారతదేశం బంగారు ప్రమాణమని ఆయన నొక్కి చెప్పారు. ఢిల్లీ శాసనసభకు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, భాగస్వామ్య, ప్రాప్యత, అందరినీ కలుపుకొని, సురక్షితమైన ఎన్నికలను నిర్వహించడానికి కమిషన్ కట్టుబడి ఉందని శ్రీ కుమార్ చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు.




# దేశంలో ఎక్కడ లేని "ఎలక్ట్రిక్ వెహికిల్" పాలసీ తెలంగాణలో

మొదటి పేజీ తరువాయి

విధానాలపైన రవాణా వ్యవస్థపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసారు. రోడ్డు రవాణా భద్రత పట్ల కేంద్రం అనుసరిస్తున్న సాంకేతికతను అడిగి తెలుసుకున్నారు. వాహనాల నుంచి వెలువడే వాయు, శబ్ద కాలుష్యం తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి మంత్రి ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను పరిశీలించారు. చిన్న వయ-స్సులోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించిందన్నారు. చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు 52 పాఠశాలలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ జాతీయ రహదారి భద్రతా మాసంలో ఈ చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ కేంద్రంగా డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, మేడ్చల్ ప్రాంతంలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని రవాణా శాఖ సేకరించిందని తెలిపారు.




# ప్రముఖ కళాకారుడు జగదీష్ మిట్టల్ మృతి

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ప్రముఖ కళాకారుడు జగదీష్ మిట్టల్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రముఖ కళాకారుడు, కళా సంపాదకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత జగదీష్ మిట్టల్ మరణం పట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు. అలాగే భారతీయ కళలు, వారసత్వాన్ని పరిరక్షించడానికి, వాటిని ప్రోత్సహించడానికి జగదీష్ మిట్టల్ చేసిన అపారమైన కృషి అమూల్యమైనదని



పేర్కొన్నారు. అంతేగాక హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభించిన "జగదీష్ అండ్ కమలా మిట్టల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ ఆర్ట్ ద్వారా వారు అందించిన వారసత్వం తరతరాల కళాకారులు, కళాభిమానులు, చరిత్రకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఇక జగదీష్ మిట్టల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## భారత్ లో తగ్గిన పేదరికం

భారత్ అభివృద్ధి చెందుతున్న భారత్ కాదు.. ఇప్పుడు అభివృద్ధి చెందిన భారత్. కొన్నేళ్లపాటు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తింపు పొందింది. గతంలో ఎన్‌సీఏఈఆర్ ఓ నివేదిక విడుదల చేసింది. తాజాగా ఎస్‌బీఐ కూడా ఈమేరకు నివేదిక సమర్పించింది. దశాబ్దాల కాలంలో భారత్ పేద దేశంగా గుర్తింపు పొందింది. ఇప్పటికీ పిల్లలు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారు. నాలుగేళ క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా కారణంగా చాలా మంది జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియాఇర్వహించిన సర్వేలో భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. మేరకు నివేదిక తాజాగాడుదల చేసింది. 2024లో దేశంలో పేదరిక రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోవడంతో, ఎస్‌బిఐ అధ్యయనం కూడా దేశంలో తీవ్రమైన పేదరికం కనిష్టస్థాయికి తగ్గినట్లు స్పష్టం చేసింది. ఇది "సమగ్ర స్థాయిలో" భారతదేశంలో పేదరికం రేట్లు ఇప్పుడు 4-4.5 శాతం పరిధిలో ఉండవచ్చు. భావిస్తున్నాం. దీంతో దాదాపు తీవ్రమైన పేదరికం అత్యల్ప స్థాయిలో ఉంది అని అధ్యయనం పేర్కొంది. కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్) నివేదిక ఆధారంగా గత కొన్నేళ్లలో గ్రామీణ, పట్టణ పేదరిక స్థాయిలలో గణనీయమైన తేడాలు వచ్చాయని ఎస్‌బిఐ సర్వే హైలెట్ చేసింది. సర్వే ప్రకార గ్రామీణ పేదరికం 2024 ఆర్థిక సంవత్సరంలో 4.86 శాతంగా అంచనా వేయగా, ఇది 2023 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతంగా, 2012 ఆర్థిక సంవత్సరంలో 25.7 శాతం కంటే గణనీయంగా తగ్గింది. గడిచిన 12 ఏళ్ల క్రితం భారత్‌లో పేదరికం 21.2 శాతంగా ఉందని.. అది 2022?24 నాటిక ఏకంగా 12.7 శాతం మేర పడిపోయి 4.86 శాతానికి తగ్గినట్లు తెలిపింది. 2022? 24 లో దేశంలో పేదరికం 4.86 శాతంగా నమోదైనట్లు తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. ఈ వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం దేశంలో 2004?05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. ఇక 2011? 12 నాటికి అది 21.2 శాతానికి పడిపోయింది. తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ విజృంభించడం, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా గ్రామీణ వ్యసాయంపై కరోనా ప్రభావంత అంతగా లేదు. దీంతో పేదరిక 2022?24 నాటికి 4.86 శాతానికి తగ్గిందని వెల్లడించింది. ఇక ఇటీవల నీతి ఆయోగ్ నిర్వహించిన సర్వే కూడా దేశంలో పేదరికం 5 శాతం తగ్గినట్లు తెలిపింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే (ఐహెచ్‌డీఎస్) ఇటీవల పూర్తి చేసిన వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఐహెచ్‌డీఎస్ నివేదిక ప్రకారం దేశంలో 2004- 05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. అది 2011- 12 వచ్చే నాటికి 21.2 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపింది. అయితే అలాంటి సవాళ్లు ఎదురైనా 2011-12 నుంచి చూసుకుంటే 2022- 24 వచ్చే నాటికి దేశంలో పేదరికం 8.5 శాతానికి పరిమితమైనట్లు నివేదిక తెలిపింది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011?12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004?05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011?12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. గ్రామీణ పేదరికం తగ్గడానికి ఎస్‌బీఐ కొన్ని కారణాలను తెలిపింది. పేదలకు ప్రభుత్వం మద్దతు తెలిపింది. అదే విధంగా డీబీటీ, ప్రభుత్వ మద్దతు ధరల్లో మార్పు, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, రైతుల ఆదాయం పెంచడం వంటి కారణాలతో గ్రామీణ పేదరికం తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వాలు కూడా పేదలకు సంక్షేమం కోసం పని చేస్తుండడం, విరివిగా రుణాలు అందిస్తుండడం కారణంగా కూడా పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వెల్లడించింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011-12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004-05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011-12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. మరో వైపు దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిందని ప్రధాని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉన్నదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశాభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

# ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించాలి

**- నిరుద్యోగులు కష్టంతోనే పైకి ఎదగాలి**
**- రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో మెగా జాబ్ మేళా**
**- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**





గోవిందరావు పేట, జనవరి 07 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పిఎస్‌ఆర్ గార్డెన్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీఎంఎం సంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సి జి ఎం ఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి. షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టి. ఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందని, ఇదే తరహాలో గత సంవత్సరం జూలై నెలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉపాధి జీవన ఉపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడి సాధించాలని, జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుండి 250 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు చేయడం అవమానంగా భావించవద్దని, ఆయా కంపెనీలలో కష్టపడుతూ ఉన్నత స్థాయికి ఎరిగి మరో నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలోనే ఉంటూ వ్యవసాయం వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓ గా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలని సూచించారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి నేడు ఈ స్థాయికి ఎదిగానని తనను ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగులు ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేడు 12 వేల 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఉద్యోగ అవకాశాలు రాని పక్షంలో నిరుద్యోగులు నిరాశ చెందకుండా పుస్తక పట్టణ చేస్తూ వివిధ అంశాలపై అవగాహన కల్పించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. రానున్న రోజులలో ఇదే తరహాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పాత్రలను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓ లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎల్ డి ఎం జయప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐనవోలు జాతరను విజయవంతానికి సమన్వయంతో కృషి చేయండి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**





హనుమకొండ జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు లోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. జాతర కు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే మహిళా భక్తులకు స్నానపు గదులు, టాయిలెట్స్ సరిపోను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జాతర లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మినీ వెహికల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఐనవోలు జాతర ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. వీఐపీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందన్నారు. మంత్రి సురేఖ తో వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర అభివృద్ధికి రూ.10 కోట్లు కావాలని అన్నారు. జాతర అభివృద్ధి కి శాశ్వతంగా ఉండేలా స్నానపు గదులు, టాయిలెట్స్, తదితర పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత జాతర ను విజయవంతంగా నిర్వహించిన విధంగానే ఈ జాతరను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని, తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసే దగ్గర నీడ ఉండే విధంగా షెడ్స్ సిద్ధం చేయాలన్నారు. జాతర లో ప్లాస్టిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణదారులకు తెలియజేయాలనీ, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను విక్రయించినట్లయితే జరిమానా విధించాలన్నారు. జాతర లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘాను ఉంచాలన్నారు. వరంగల్ మేయర్ సుధారాణి మాట్లాడుతూ మేడారం తరువాత జరిగే పెద్ద జాతర ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర అని, జాతర ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఫాగింగ్ మిషన్ జాతర లో ఏర్పాటు చేస్తామన్నారు. చెత్త తరలింపునకు సంబంధించి డంపర్ బిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్పొరేషన్ పరంగా అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి సారి ఏవిధంగానైతే విజయవంతంగా నిర్వహిస్తున్నారో ఈ జాతర ను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త తరలింపు లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎక్కడ కూడా సమస్య లేకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున జాతర కు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ కు సిబ్బందిని కేటాయిస్తామని, చెత్త తరలింపు కోసం స్వచ్ఛ ఆటోలను సిద్ధంగా ఉంచుతామన్నారు. కుడా తరపున కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలన్నారు. మున్సిపల్ శాఖ అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జాతరకు భక్తులు ఈసారి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. కుడా శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కూడా ఛైర్మన్ ఎనకాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జాతరకు కావలసిన ఏర్పాట్లను కుడా ఆధ్వర్యంలో చేపడతామని, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమర్పించినట్లయితే వాటిని సమకూర్చుతామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, కుడా, సంక్షేమ, విద్యుత్తు, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరించారు. జాతర కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి, టెస్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ రవీందర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ తిరుపతి, ఐనవోలు దేవస్థాన ఈవో నాగేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

**- అన్ని పనులు నాణ్యతతో శశ్వతంగా నిలిచేగా ఉండాలి**
**- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు**
**- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరగనున్న మినీ మేడారం జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి వని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. రానున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సాయంకాలం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనుల అంచనా వివరాలను మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మినీ మేడం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజులుగా భక్తులు రాక పెరిగిపోయిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండే భక్తుల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతరకు వచ్చి అన్ని లింక్ రోడ్లను జనవరి 31 లోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అమ్మవార్ల ను భక్తులు దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుద్ధ్య లోపం జరగకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని డిపిఓను ఆదేశించారు. ఐదు రోజులపాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్యూల్ ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమే పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లా అధికారులు సమర్పించిన అంచనాల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అవసరం కానున్న నిధులను మంజూరు చేయిస్తానని, జాతర విషయంలో జిల్లా యంతరంగంతో పాటు ఐటిడిఏ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశ లో ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆశా డే కార్యక్రమం



మహబూబాబాద్ జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలకు ప్రోత్సహించాలని అదేవిధంగా సాదారణ ప్రసవాలను ప్రోత్స హించుటకు గర్భిణీ స్త్రీలను మరియు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గత నెలలో జరిగిన అబార్షన్ల పై సమీక్షించి క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు మొదటి కాన్పులో ఆడపిల్లలు ఉండి రెండోసారి గర్భం దాల్చిన వారిపై గట్టి నిఘా ఉంచాలని, సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ కేసులను 100 శాతం పూర్తి చేయాలని, వ్యాధి నిరోధక టీకాలను 100 శాతం చేయాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుదీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ను రెగ్యులరైజ్ చేయాలి

## కేయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు ధర్నా



హనుమకొండ కేయూ, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాల బోధన సిబ్బందిని గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. అదేవిధంగా వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యురైజ్ చేయాలని గత కొంతకాలంగా వర్సిటీ అధ్యాపకులు ఆందోళనలు చేస్తున్నారు. దానిలో భాగంగా మంగళవారం కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపక సంఘ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో వర్సిటీ పరిపాలన భవనం ముందు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ధర్నా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ తమ న్యాయమైన డిమాండ్ క్రమబద్ధీకరణను కోరుతూ అనేక ఆందోళన చేసినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం యూనివర్సిటీలను విస్మరించి, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జీవితాల్లో చీకట్ల నింపిందని, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీనిచ్చిన విధంగానే యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ను క్రమబద్ధీకరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డికి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోఆర్డినేషన్ కమిటీ బాధ్యులు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తమకు జరుగుతున్న అన్యాయం పట్ల పలువురు కాంట్రాక్ట్ అధ్యాపకులు రిజిస్టర్ కి విన్నవించడం జరిగింది. ఇట్టి విషయాలపై విసీ దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వానికి నివేదించడం కోసం ప్రయత్నం చేస్తామని ప్రొఫెసర్ మల్లారెడ్డి మాట్లాడడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపక సంఘ కోఆర్డినేషన్ నేతలు, డా. బి. సతీష్, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్, డా. మాదాసి కనకయ్య, డా. జూల సత్య, డా. సాదు రాజేష్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ టీ నాగయ్య, సిద్దార్థ్, తూర్పాటి వెంకటేష్, డాక్టర్ సూర్యనారాయణ, డా. సిహెచ్ నాగేశ్వరరావు, డా. మామిడి లింగయ్య, డా. సదాశివుడు డా.చంద్రశేఖర్, డా. రఘువర్ధన్ రెడ్డి, డా. రమేష్,డా. సతీష్, డా. శ్రీధర్ రావు,డా. చందులాల్,డా. ప్రణీత,డా. ప్రియాంక, డా. సుజాత, రాజేశ్వరి,డా. వందన, డా. భాగ్య, డా. శ్రీదేవి, డా. శ్రీలత, డా. సుచరిత పాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గృహ కుట్టు యంత్రాలకై క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

## – మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాస రావు

మహబూబాబాద్ జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (%TGCMFC%) ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని పేద, నిరుద్యోగ, అర్హత మరియు శిక్షణ పొందిన క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు "ఇందిరమ్మ మహిళా శక్తి" పథకం కింద ఉచిత గృహ కుట్టు యంత్రాలను అందజేయనున్నది.

క్రిస్టియన్ మైనారిటీ మహిళా దరఖాస్తుదారు తమ దరఖాస్తు ఫారమ్ ను TGOBMMS వెబ్ పోర్టల్ tgobmms.cgg.gov.in ద్వారా 20-01-2025 (సాయంత్రం 5-00 గం. వరకు) లోగా సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాస రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హత ప్రమాణాలు:

1. క్రిస్టియన్ మైనారిటీ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగ మహిళలుబీ నిరుపేదలు, విడాకులు, వితంతువులు, అనాథలు మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
2. బాప్తిసం / BC-C సర్టిఫికేట్ కలిగి ఉండాలి.
3. తెల్ల రేషన్ కార్డ్ / ఆహార భద్రత కార్డు లేదా రెండూ అందుబాటులో లేకుంటే, ఆదాయ ధృవీకరణ పత్రం మాత్రమే అందించాలి, అభ్యర్థి యొక్క తల్లిదండ్రుల / సంరక్షకుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కంటే తక్కువ మరియు పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షల వరకు ఉండాలి.
4. దరఖాస్తుదారు యొక్క వయోపరిమితి 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి (వయస్సు రుజువుగా ఓటర్ ID/ఆధార్ కార్డ్) తప్పనిసరి
5. నివాస రుజువుగా ఆధార్ కార్డ్ తప్పనిసరి.
6. ఒక కుటుంబానికి/ఇంటికి ఒక కుట్టు యంత్రం ఇవ్వబడుతుంది.
7. TSCMFC ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
8. శిక్షణా ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి (ఐచ్ఛికం).
9. కనీస విద్యార్హత – 5వ తరగతి.
10. దరఖాస్తుదారు గత 5 సంవత్సరాలలో TGCMFC నుండి ఆర్థిక సహాయం పొందలేదని స్వీయ-ప్రకటన ఇవ్వాలి. వివరములకు 9182540680, 9573769507 ను కార్యాలయ సమయములో సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# భూమాత అమలు కు ముందే సమస్యల పరిష్కారానికి నివేదికలు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూమాత పోర్టల్ అమలకు ముందు మాడ్యూల్లో తలెత్తే సమస్యలు మరియు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆర్డీవోలు మరియు తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమాత మాడ్యూల్ అమలు లో భాగంగా పోర్టల్ లో తలెత్తే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలకు తీసుకోవలసిన చర్యలను అందరూ తాసిల్దారులు లిఖితపూర్వకంగా నిర్దేశిత పట్టిక ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. వచ్చిన సూచనలు మరియు సలహాలను ఉన్నతాధికారులకు పంపడం ద్వారా మాడ్యూల్ లో మార్పులు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ చట్టం మరియు కొత్త చట్టం పై తాసిల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు,మండలాల పరిధిలో ఉన్న అటవీ శాఖ భూముల వివరాలను అటవీ శాఖ గెజిటెడ్ మరియు రెవెన్యూ రికార్డులతో సరిచూసి ఏ సర్వే నెంబర్లు ఎంత అటవీ భూములు ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. దీని ద్వారా మిగిలిన ప్రభుత్వ భూములను ఎయిర్ పోర్ట్, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

# భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెల్ కంపెనీ సౌజన్యంతో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, విజ్ఞాన ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, అందుకోసం ఈ ప్రయోగశాల విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులతో అనేక అంశాలపై ప్రశ్నలు వేస్తూ వారి తెలివితేటలను పరిశీలించి, విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని అభినందించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రమేష్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సునంద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. కృష్ణమూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, సిఎంఓ బి. నరసింహారావు, జిసిడిఓ గౌసియా బేగం, సైన్స్ ఆఫీసర్ సిహెచ్. ఉపేందర్, మండల విద్యాశాఖ అధికారి వి. రాజేందర్, జెడ్పిఎస్ఎస్ తొర్రూర్ ప్రధానోపాధ్యాయులు రమేష్, స్మైల్ ఫౌండేషన్ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్



కాటారం, జనవరి 07 (తీన్మార్ న్యూస్): మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. కాటారం మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు, అదేవిధంగా శ్రీపాద కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల నుండి సినిమా హాలు వరకు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వివేకానంద పాఠశాల నుండి అయ్యప్ప గుడి వరకు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ పనులు ప్రజల అవసరాలను తీర్చడంలో కీలకంగా ఉంటాయని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.

# రహదారి భద్రత సమిష్టి బాధ్యత

## జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఘన్పూర్ మండలం చెల్పూర్ లో జాతీయ రోడ్ భద్రత మాసోత్సవంలో భాగంగా ఆటో యూనియన్ మరియు మోటార్ సైకిల్ పై ప్రయాణించే అందరికి రోడ్ నియమ నిబంధనలను సూచిచడం జరిగిందని ఆయన తెలిపారు. రోడ్ భద్రత అనేది అందరీ సమిష్టి బాధ్యత ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని మరియు మోటార్ సైకిల్ మీద ప్రయాణిచ్చే ప్రతి ఒక్కరు తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్ మరియు ఓవర్ టేకింగ్ చెయ్యరాదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, వాహనానికి కావలిసిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచాలని ఆయన సూచించారు. ప్రమాదం అనేది హటాత్తు పరిణామని, మన భారతదేశంలో ఎక్కువ మరణాలు రోడ్ ప్రమాదాల ద్వారానే జరుగుతున్నాయని, అందుకు ప్రధాన కారణాలు అవగాహన లోపం, తాజాగ్రత్త వల్లనే సంభవిస్తున్నాయని కాబట్టి అందరు రోడ్ నియమ నిబంధలను తు.చ. తప్పకుండా పాటించాలని ఆటో యూనియన్ నాయకులకు మరియు డ్రైవర్లను సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్ లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, తహసీల్దార్ లు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీ మహిళలు ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

జనగామ జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): కుట్టు శిక్షణ పొందిన క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నందున అర్హులైన క్రిస్టియన్ మహిళలు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలు లోగా దరఖాస్తులు అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.రవీందర్ తెలిపారు. కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు శిక్షణలో నైపుణ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తుందన్నారు. అర్హులైన మహిళలు తమ దరఖాస్తులను TGOBMM వెబ్ పోర్టల్ ద్వారా tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆన్లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జనగామ లో అందజేయాలన్నారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు కంటే తక్కువ, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలని, క్రిస్టియన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, దరఖాస్తుదారుని వయోపరిమితి 18 సంవత్సరముల నుండి 55 సంవత్సరంల మధ్య ఉండాలన్నారు.

ఓటరు ఐడి/ఆధార్ కార్డు తప్పనిసరిగా జత చేయాలన్నారు. కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, కనీస విద్యార్హత 5వ తరగతి గా పేర్కొన్నారు. ఇతర వివరములకు కార్యాలయం వేళలలో సంప్రదించాలన్నారు.

# ప్రైమరి పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలి

## – ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ డిమాండ్



తాడ్వాయి, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు నియమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తాడ్వాయి మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కార్యాలయంలో వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేయడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ (జంపన్నవాగు) కొత్తూరు గ్రామంలో విద్యార్థులు 30 మంది దాకా ఉంటే ఒక్కరే ఉపాధ్యాయులు ఉన్నటువంటి పరిస్థితి అదే విధంగా అన్ని సబ్జెక్టులు ఒకే టీచర్ చెప్పాలంటే సాధ్యం కాదు ఉపాధ్యాయులు లేకపోతే పేద మధ్య తరగతి విద్యార్థులు ఎలా చదువుకుంటారు అని వారన్నారు వెంటనే దీనిపై స్పందించి ఉపాధ్యాయులను నియమించాలని వారు ఉన్నారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు బాలు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించడమైనది. ఈ ప్రజా వాణికి జిల్లా ప్రజల వివిధ సమస్యలపై దరఖాస్తులు కలెక్టరకు స్వయంగా అర్జీ పెట్టుకోగా వాటిని స్వీకరించి పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేయడమైనది. ఇట్టి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి లో 88 దరఖాస్తులు రాగా జడ్పీ సీఈవో కి 26, రెవెన్యూ శాఖకు 18 దరఖాస్తులు వచ్చాయి మిగతావి వివిధ శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తిలో అభివృద్ధి వేగవంతంగా పూర్తి చేయాలి

### బిల్లులను సకాలంలో చెల్లించాలి
### గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్






ములుగు జిల్లా, జనవరి 07 (తీన్మార్ న్యూస్): గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామములోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్ అన్నారు. మంగళవారం రాజ్ భవన్ నుండి గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల కు సంబంధించిన జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్ మాట్లాడుతూ గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ దివాకర్ టి.ఎస్. జిల్లాలోనీ తాడ్వాయి మండలము కొండపర్తిలో చేపట్టిన అభివృద్ధి పనుల పై మాట్లాడుతూ ఉన్నత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని, పలు కంపెనీలు చెందిన సిబ్బంది నాణ్యమైన విద్య అందించడానికి సహకరిస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామమైన కొండపర్తి గ్రామంలో పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయని ఈ నెల 28వ తేదీలోగా సివిల్ పనులు పూర్తి చేసి సంబంధిత కాంట్రాక్టర్ భవనాన్ని అప్పగించనున్నారని, అదే గ్రామంలో రెడ్ కో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎల్ఈడి బల్బులను అమర్చడం జరిగిందని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు సకాలంలో స్కూల్ యూనిఫామ్స్ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వివిధ శాఖల అధికారుల సమన్వయంతో సకాలంలో పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ముగ్గుల పోటీలు




హనుమకొండ, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం లో ప్రజలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటని, దీనిని ప్రతి సంవత్సరం కళాశాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విధానం. మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలను పరిశీలించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ తెలుగువారి పవిత్రమైన పండుగలలో సంక్రాంతి ముఖ్యమైందని, ముఖ్యంగా గ్రామీణ వాతావరణంతో కూడుకున్న సంక్రాంతి పండుగ ముగ్గులతో ఎంతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారని అన్నారు. కళాశాలలోని విద్యార్థులకు ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో సాంప్రదాయక, ఆధునిక సాంకేతిక, మాతృత్వ, యువత, సైతాన్, వంటి ముగ్గులను విద్యార్థులు వేశారని తెలిపారు. పోటీలను పరిశీలించి న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేస్తారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్,డాక్టర్ కనకయ్య, డాక్టర్ రమేష్, డాక్టర్ సుచరిత పాల్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ నాగయ్య, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలతోపాటే మున్సిపల్ ఎన్నికలు..

హైదరాబాద్: తెలంగాణలో పంచాయతీల కాలపరిమితి ముగిసి ఏడాది కావస్తోంది. మరోవైపు ఈనెల 26తో మున్సిపాలిటీల పదవీకాలం ముగియనుంది. దీంతో పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే 11 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు సవరించాలని నిర్ణయించింది. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. సంక్రాంతి తర్వాత రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. అయితే జనవరి 26న మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు కూడా ముగియనుంది. దీంతో రాష్ట్రం ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఇప్పటికే సంక్రాంతి తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిపికేషన్ ఇచ్చి.. ఫిబ్రవరిలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. కులగణన వివరాలు ఇప్పటికే బీసీ డెడికేషన్ కమిషన్‌కు చేరడంతో త్వరలోనే రిపోర్ట్ ప్రభుత్వానికి ఇవ్వనుంది. దీని ప్రకారం రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల అంశం పెండింగ్‌లో ఉండడంతోనే ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ఆ సమస్య లేదు. దీంతో పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవల కొత్తగా 12 మున్సిపాలిటీలు, రెండు(మహబూబ్‌నగర్, మంచిర్యాల) కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిపై రెండు రోజుల్లో గెజిట్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందులో 129 మున్సిపాలిటీల పదవీకాలం జనవరి 26న ముగుస్తుంది. మరో ఏడు మున్సిపాలిటీలు కార్పొరేషన్ల టర్మ్ మే వరకు ఉంది. జీహెచ్ఎంసీ పదవీకాలం ఫిబ్రవరి వరకు ఉంది. ఈ ఏడాది డిసెంబర్, లేదా వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. గతంలో 138 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి 5 మున్సిపాలిటీలు(పాల్వంచ, జహీరాబాద్, మణుగూరు, ఆసిఫాబాద్, మంమర్రి)కు ఎన్నికలు జరగలేదు. ప్రభుత్వం ఇటీవల 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లతోపాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధి పెంచింది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన చేసింది. 12 మున్సిపాలిటీల్లో కోహిర్, గుమ్మడిదల, గడ్డ పోతారం, ఇస్నాపూర్(సంగారెడ్డి జిల్లా), చేవెళ్ల, మెయినాబాద్(రంగారెడ్డి జిల్లా), మద్దూర్(కొడంగల్ నియోజకవర్గం), దేవకద్ర (మహబూబ్‌నగర్ జిల్లా), కేసముద్రం, స్టేషన్ ఘన్‌పూర్(వరంగల్ జిల్లా), అశ్వారావుపేట, (కొత్తగూడెం జిల్లా) ఏదులాలాపురం(ఖమం జిల్లా) ఉఆన్నయి. వీటిలో జనాభా, ఓటర్ల ప్రకారం ఈ ప్రాసెస్ పూర్తి కానున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ శివారులో ఉన్న 58 6గామ పంచాయతీలను సైతం శివారు మున్సిపాలిటీల్లో సర్కార్ విలీనం చేసింది. ఇక్కడ కూడా వార్డుల విభజన చేయనుంది. ఇవన్నీ నెల రోజుల్లో కొలిక్కి ఆరనున్నాయి. పంచాయతీ ఎన్నికలతోపాటు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సమస్య ఉండదనే అభిప్రాయం కూడా ఉంది. లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం ఇటీవలే కుల గణన చేపట్టింది. ఇందుకు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తయింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వారంలోగా నివేదిక అందే అవకాశం ఉందని సమాచారం. దీని ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది.

# 26 రిపబ్లిక్ డే నుంచి రైతు భరోసా

**- గత ప్రభుత్వ పాలకులు రాళ్లకు, రప్పలకు, గుట్టలకు రైతుబంధు**
**- బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసింద్రు**
**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి,జనవరి07(తీన్మార్ న్యూస్) వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో రైతు భరోసా ను 6 వేలు కు పెంచుతూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు,స్థానిక నాయకులు ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే గత ప్రభుత్వ పాలకులు రాళ్లకు, రప్పలకు, గుట్టలకు రైతుబంధు పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో షరతులు లేకుండా సాగు చేస్తున్న వ్యవసాయ భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తామన్నారు. అదేవిధంగా రిపబ్లిక్ డే నాడు భూమిలేని అర్హులైన నిరు పేదలకు ఏటా రూ.12 వేలు అందజేస్తామని తెలిపారు. త్వరలో రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ సర్కార్ పదేండ్లు వాగ్దానాలు, మాటలతోనే మోసం చేసింది తప్పితే రూ. లక్ష కూడా సక్రమంగా రుణమాఫీ చేయలేదన్నారు. ఇచ్చిన ఆ కాస్తా డబ్బులు కూడా నాలుగు విడతలుగా ఇవ్వడంతో అదంతా వడ్డీలకే సరిపోయిందన్నారు. రుణమాఫీ చేయలేని కేటీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిరసన పేరుతో చేసిన ధర్నాలో బిఆర్ఎస్ కార్యకర్తలు తప్ప రైతులను లేరన్నారు. ఆర్థికంగా సమస్యలున్నా రూ.22 వేల కోట్లతో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో క్వింటాల్?కు రూ.500 బోనస్ ఇచ్చామని కోరారు. గతేడాది కేసీఆర్ ఎగొట్టిన 7500 కోట్ల రైతుబంధును ఇచ్చి అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని,కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఏసీబీ విచారణను కప్పిపుచ్చుకునేందుకు నిరసనల పేరుతో బిఆర్ఎస్ డ్రామా చేసిందని,ఫార్ములా ఈ రేసు కేసు లో కేటీఆర్ తప్పు చేసింది నిజమని, కేటీఆర్ దోచుకున్నది నిజమని, కేసులో కేటీఆర్ దోషి అనేది నిజమని అన్నారు. అది తెలుసు కాబట్టే కేటీఆర్ విచారణ ఎదుర్కొవడానికి భయపడుతున్నాడని కేటీఆర్ కు కోర్టులో శిక్ష తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పి ప్రశాంత్,సి డి సి చైర్మన్ గొల్ల బాబు, కాంగ్రెస్ కార్యదర్శిలు పి కృష్ణారెడ్డి, ఎం జె బోయెజ్,మాజీ జెడ్పిటిసి పి జె బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్ పల్లి యాదవ్, కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రావుల కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, మాసన్న, సాయి రెడ్డి, మన్యం, బాలరాజ్, కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ జె ఎం మిషేక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబర్లు సలీం ఖాన్, పి మోహన్ రెడ్డి, గంగు బాల్ రెడ్డి, జెసిపి రాములు, రవీందర్ రెడ్డి, జె సుభాష్, పెంటన్న యాదవ్, రామ్ లాల్ నాయక్, ఏం ముస్తఫా, పి కురుమూర్తి నాయుడు, కృష్ణారెడ్డి, రెడ్డి జగన్ రెడ్డి,సాయిలు యాదవ్, ఎస్ కే రాజు, బాలకొండ యాదవ్, లక్ష్మయ్య యాదవ్ తదితర రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఇవ్వాలని మహిళా కూలీల నిరసన

**- వరంగల్ డిక్లరేషన్ హామీలు భోగిమంటల్లో కాల్చిన రైతులు**
**- మద్దతు తెలిపిన బి.ఆర్.ఎస్**
**- సమగ్ర రుణ మాఫీ,రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తాం**
**- బి.ఆర్.ఎస్ నాయకులు స్పష్టీకరణ.**

వనపర్తి: ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి 15000 చెల్లించాలి అని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేసింది ఈరోజు మండలములోని పెద్దగూడెం గ్రామములో నాట్లు వేస్తున్న మహిళా కూలీలు రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని మహిళకు 2500ఇస్తామంటే గంప గుట్టగా ఓట్లు వేసామాని కె.సి.ఆర్ హయాములో వచ్చే రైతు భరోసా బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పెద్దగుడెం చౌరస్తాలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలసి రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశార. అనంతరం నాయకులు గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారం కోసం ఆరు గ్యారంటీలు,420హామీలు ఇచ్చి నేటి ప్రభుత్వం ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది.ముఖ్యంగా రైతులకు సమగ్ర రుణ మాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీకి 40వేలకోట్లు అవసరమని ప్రకటించి క్యాబినెట్ నందు 27వేల కోట్లకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం కేవలం 17వేల కోట్లు ఇచ్చి అరకొర రుణ మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. అంతే కాకుండా అధికారం వచ్చిన 100రోజులలోరైతు భరోసా ప్రతి ఏకారానీకి 15000ఇస్తామని ఇప్పుడు నాన కొర్రీలు,ఆంక్షలు పెట్టీ ఎకరానికి 12000వేలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. గతములో కె.సి.ఆర్ ,గతప్రభుత్వములో కేటాయించిన 7600 కోట్లు మాత్రమే ఇచ్చిన ఈ ప్రభుత్వం ఒక్క పైసా కూడా రైతు భరోసా ఇవ్వకుండా వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టింది. ఇప్పుడేమో వ్యవసాయ యోగ్యమైన భూములకు 12000వేలు ఇస్తామని అధికుడా జనవరి 26తర్వాత ఇస్తామని చెబుతూ స్పష్టత లేకుండా ప్రకటనలు చేయడం వల్ల రైతులు ఆందోళన కు గురవుతున్నారు. అదేవిధంగా కౌలు,రైతు కూలీలకు ఇస్తామన్న 12000వేల గురించి ఊసే లేదు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో ఎగ్గొట్టిన 7500 మరియు పెంచిన 2500తో కలిపి ఎకరానికి 17500రూపాయలు చెల్లించాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతులకు ఈ ప్రభుత్వం బకాయిపడ్డ 26వేల కోట్ల రైతు భరోసా, కౌలు రైతులకు,రైతు కూలీలకు 12000వేలు చెల్లించేవరకు రైతులతో కలసి పోరాడుతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరి స్తున్నాము. ఈ కార్యక్రమంలో పి.కురుమూర్తి యాదవ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నందీమల్ల. అశోక్, పరంజ్యోతి, రఘువర్ధాన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, దెవర్ల.నరసింహ,సుదర్శన్ రెడ్డి, నరేష్, చిట్యాల.రాము, బండారు కృష్ణ, నాగన్న యాదవ్ ఉంగ్లమ్. తిరుమల్, స్టార్. రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,బొబ్బిలి.ప్రేమ్ కుమార్, జోహేబ్ హుస్సేన్, ఆరీఫ్,శ్రీను, ఇమ్రాన్,ధర్మా నాయక్, బాలకృష్ణ, నారాయణ నాయక్, టీక్యా నాయక్, మాజీ సర్పంచ్. కొందన్న, అశోక్ కుమార్, తెలుగు.వెంకటయ్య, చోటు, సుధాకర్ చారి,బాబు నాయక్, నందిమల్ల. సుబ్బు, రామస్వామి, శివ లక్ష్మణ్ గౌడ్, ముని, అఖిలందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి

**- విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించొద్దు**
**- తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీయూఈఈయూ) : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి**




సిద్దిపేట: విద్యుత్ రంగంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్లను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీయూఈఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న లైన్‌మెన్‌లకు సమానంగా పని చేస్తున్న అన్‌మ్యాన్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం తీసుకురావడం వల్ల పీస్ రేట్ వర్కర్లకు వచ్చే వేతనం తగ్గిందని, వారికి కనీస వేతనం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను మానుకో వాలని, ఉద్యోగాల నియామకం చేపట్టి పని భారం తగ్గించాలని మహాసభలో తీర్మానం చేసినట్టు తెలిపారు. అనంతరం యూనియన్ రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి

**- ఎంపీడీవోలు తహసీల్దార్లు ప్రజావాణికి తప్పనిసరిగా రావాలి..!**
**- కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్: కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి అనంతరం వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులు ధరణి భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని హాస్టళ్లను తనిఖీ చేసి సౌకర్యాలు పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలకు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని సూచించారు. త్వరలో మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ఈ నెల 30 వ తేదీలోగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించాలని. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి లో సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. తమ పరిధిలోని భూ సేకరణకు సంబంధించిన కేసులను అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీవోలుఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరాలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. లబ్ధిదారుల గుర్తింపునకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయడంపై అధికారులను అభినందించారు. ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే పూర్తి చేయాలన్నారు. యాప్ లో వివరాలను తప్పుగా నమోదు చేసినట్లు తేలితే సర్వే చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అంచనా వ్యయం, పెండింగ్ బిల్లుల వివరాల వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఈజీఎస్, ఆర్అండ్ బీ, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**- నేరుగా కమిషనర్ చేతికే వినతిపత్రాలు**
**- వీటిపై చర్యలకు 3 వారాల గడువు**
**- ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు స్వీకరణ**




సిటీ: అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా నేతృత్వంలో నిర్వహించిన ప్రజావాణికి విశేష స్పందన లభించింది. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో సోమవారం మొదటిసారి నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువలా వచ్చాయి. ప్రతి సోమవారమూ నిర్వహించ తలపెట్టిన ప్రజావాణిలో భాగంగా మొదటి రోజు 83 ఫిర్యాదులు వచ్చాయి. హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మొదలై రాత్రి వరకు వచ్చిన ఫిర్యాదులను నేరుగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వీకరించారు. ఫిర్యాదుదారులకు ముందుగా టోకెన్లు అందజేశారు. సమస్య ఏమిటి..? ఏ ప్రాంతానిది..? పూర్తి వివరాలు తెలుసుకుని అప్పటికప్పుడే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు కమిషనర్ సూచించారు.
హైడ్రా పరిధిలోని ఫిర్యాదులే కాకుండా ఇతర శాఖలకు చెందిన సమస్యలపై కూడా ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఆయా శాఖాధిపతులకు అందజేయాలంటూ కమిషనర్ సూచనలు చేశారు. అయితే, ఔటర్ రింగ్ రోడ్డు పరిధి దాటి ఇతర జిల్లాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. తమ పరిధిలో లేదని ఫిర్యాదుదారులకు కమిషనర్ నచ్చజెప్పి వెనక్కి పంపించారు. సామాన్యుల నుంచి ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులు, ఆర్మీ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల నుంచి కమిషనర్‌కు నేరుగా ఫిర్యాదు చేశారు. ప్రతి ఫిర్యాదుపై హైడ్రా కార్యాలయంలో అధికారులతో చర్చించారు. ఆయా ఫిర్యాదులు ఎవరి పరిధిలో ఉంటే వారికి అందజేసిన కమిషనర్ వారం రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. మీరు కూడా ఫాలోఅప్ చేయాలంటూ ఫిర్యాదు దారులకు కమిషనర్ సూచించారు. 3 వారాల్లో ఫిర్యాదుపై స్పందన ఉంటుందని తెలిపారు.

# అర్హులందరికీ ఇండ్లు, ఇంటి స్థలాలివ్వాలి

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్**
**- జనగామ కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో గుడిసెవాసుల ధర్నా**



జనగామ: అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు, ఇంటిస్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట ఇండ్లు లేని నిరుపేదలు, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులు ఇందిరమ్మ మూడో విడత ఇండ్ల స్థలాల లబ్దిదారులు, మహిళలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద బైటాయించి ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పార్టీలకతీతంగా జరగాలని, గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నాలో అబ్బాస్ మాట్లాడుతూ.. జనగామ జిల్లాలో ఇండ్లు, ఇంటి స్థలాలు లేనివారు 30 వేల కుటుంబాలకు పైగా ఉన్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఇల్లు కట్టుకోలేని ప్రజలు పూరిగుడిసెలు, అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారంతా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని ప్రభుత్వ పట్టాలకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పటేల్‌గూడెం గ్రామంలో గుడిసెలు వేసుకున్నవారికి, బచ్చన్నపేటలోని గోపాల్ నగర్ 174 సర్వే నెంబర్‌లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అలాగే, పాలకుర్తి మండలం మంచుప్పుల, లింగాలఘనపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. నర్మెట్ట మండలం వెల్దండలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలని కోరారు. చిల్పూర్ మండలంలోని రాజవరంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.15 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనితోపాటు అర్హులందరికీ రేషన్ కార్డులు, అన్ని రకాల పించన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో మన్సూర్‌కి అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, అహల్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, పుత్కనూరి ఉపేందర్, మునిగల రమేష్, ఎండి.షబానా, బోడ నరేందర్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శులు గుండెబోయిన రాజు, బొడ్డు కరుణాకర్, ఇంటి వెంకటరెడ్డి, గంగాపురం మహేందర్, నాయకులు, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

**- కలగా ఆర్థిక సమానత్వం**
**- పాలకుల విధానాల వల్లే అసమానతల భారతదేశం**
**- రాజ్యాంగ రక్షణకు సంఘటిత పోరాటం:**
**- 'కేంద్ర ప్రభుత్వ విధానాలు- రాజ్యాంగం, రిజర్వేషన్లపై ప్రభావం' సెమినార్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ**



మెదక్: కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ.. తన పదేండ్ల పాలనలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే విధానాలను అమలు చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో "కేంద్ర ప్రభుత్వ విధానాలు–రాజ్యాంగం, రిజర్వేషన్లపై ప్రభావం" అనే అంశంపై అతిమేల మాణిక్ అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌కు ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో ఆర్థిక సమానత్వం సాధించాల్సిన అవసరాన్ని అంబేద్కర్ నొక్కి చెబుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 46ను పొందుపర్చా రన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ధనిక దేశంగా భారత్ ఐదో స్థానంలో ఉందని, త్వరలోనే మూడో స్థానానికి చేరుకోబోతున్నామని మోడీ గొప్పలు చెబుతున్నారని, కానీ వాస్తవానికి దేశంలో మాత్రం అందుకు భిన్నంగా ఉందన్నారు. దేశంలో ఇప్పటికీ 30 శాతం జనాభాకు నిలువ నీడలేదన్నారు. ప్రపంచంలో పౌష్టికాహారం, రక్తహీనతతో బాధపడుతున్న వారిలో భారత్‌లోనే సగం మంది ఉన్నారని అన్నారు. దేశంలో 10 శాతంగా ఉన్న సంపన్నుల చేతుల్లో 57 శాతం సంపద పోగై ఉందని, 50 శాతంగా ఉన్న పేదల చేతుల్లో మాత్రం 11 శాతం సంపద మాత్రమే ఉందని తెలిపారు. దేశ బడ్జెట్‌కు సరితూగేలా అదానీ ఆదాయం రూ.16 లక్షల కోట్లకు మించిపోగా, కోటాను కోట్ల భారతీయులు మాత్రం రెండు పూటలా తిండికి నోచని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సరళీకృత ఆర్థిక విధానాల్ని వేగంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగాల్ని ప్రయివేట్‌పరం చేస్తోందని విమర్శించారు.
సామాజిక శ్రేణుల పురోగతిని జీర్ణించుకోలేని బీజేపీ.. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా మార్పులు చేర్పులకు పాల్పడుతూ మనుధర్మ శాస్త్రాన్ని తెచ్చిపెట్టాలని కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. దేశంలో కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవట్లేదని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేకపోవడం, గ్రామీణ పేదలకు పని దొరుకుద్దన్న గ్యారంటీ లేకపోవడం, మహిళలు, దళితులు, గిరిజనులకు రక్షణ లేని దారుణ పరిస్థితులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఒకే మతం, ఒకే దేశం, ఒకే ఎన్నికలంటూ బీజేపీ మత ప్రతిపాదికన నియంతృత్వ పద్ధతులకు శ్రీకారం చుడుతూ రాజకీయంగా లబ్దిపొందేందుకు అనేక రూపాల్లో దాడులకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించి కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడం వల్ల సామాజిక వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు సామాజిక శ్రేణులంతా ఐక్యంగా ఉద్యమించేందుకు ముందుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా నాయకులు బాగారెడ్డి, అశోక్, సురేష్, మద్దూరు శివకుమార్, ఎ.నాగభూషణం, కె.రాజయ్యలు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ధని లోన్ యాప్ ల ద్వారా 2 కోట్లు

## కాజేసిన సైబర్ నేరగాళ్ల ముఠా పట్టివేత


**సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



వనపర్తి: ఆన్లైన్ ద్వారా ధని యాప్ పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు అమాయకులకు ఫోన్లు చేసి మీకు లోన్ సాంక్షన్ అయ్యిందని ఇన్స్యూరెన్స్, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో కోట్ల రూపాయలు టోకరా పెట్టారు. జిల్లా పోలీస్ కార్యాలంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ పి ఎస్ విలేకరుల సమావేశంలో సైబర్ క్రైమ్ వివలాలు వెల్లడించారు. వనపర్తి టౌన్ కు చెందిన శ్రీ తోగుట రాజు, వయసు 43 సంవత్సరాలు, వృత్తి మెకానిక్, నివాసం: ఇంటి నెంబర్ 1–96/1 బాలనగర్, వనపర్తి టౌన్, తేది 17.12.2024 రోజు మధ్యాహ్నం 12:48 గంటల సమయంలో అతను ఫేస్బుక్ చూస్తుండగా, అష్టలక్ష్మీనితి ఫైనాన్స్ లోన్ యాప్ ప్రకటనల పేజీ ను టచ్ చేయగా అతనికి ఒక అజ్ఞాత వ్యక్తి కాల్ చేసి మేము ధని ఫైనాన్స్ నుంచి మాట్లాడుచున్నాము మీకు ఏమైనా లోని కావాలనా అని అడిగినారు. అందుకు అతను 3 లక్షల రూపాయలు కావలెను అన్నాడు. మూడు లక్షల లోను ఇస్తాము దానికి ప్రతి నెల 8860 రూపాయలు కట్టాలి అన్నారు. ఈ విధంగా 36 నెలలు కట్టాలి అన్నారు. కొద్దిసేపటికి స్కానర్ పంపియగా అతని కొడుకు టి అరవింద్ ఫోన్ పే నుండి ఇన్సూరెన్స్ కొరకు అని మొదటగా 6,850/–లు ధర్మేంద్ర కుమార్ పేరు పై స్కానర్ ద్వారా పంపించినాడు, మరికొద్ది సేపటికి 8860/– రూపాయలు పైన ఉన్న స్కానర్ కు పంపించినరు, దానికి ఒక తిట నెంబర్ వచ్చినది, ఇట్టి మొత్తం నైట్ వరకు అకౌంట్ లో జమ అయిపోతది అన్నారు. నైట్ వరకు వేచి చూసిన తర్వాత అకౌంట్ లోకి ఎలాంటి లోని డబ్బు రానాందుకు అతను 8:30 గం ల సమయంలో వారికి ఫోన్ చేసినాడు. ఎలాంటి సమాధానం లేదు. మరుసటి రజు ఉదయం 10 గం. లకు వారికి ఫోన్ చేయగా మీరు మరికొన్ని డబ్బులు వేయమని అన్నారు. వెంటనే వారికి అనుమానం వచ్చి తదుపరి డబ్బులు కట్టలేదు. ఇట్టి ఆన్లైన్ మోసం వలన వారు మోసపోయిన మొత్తం డబ్బులు 15,710/– రూపాయలు, మొదట వారు ఔఅఖీఖ (1930) నందు రిపోర్ట్ చేసి, తేదీ 21-12-2024 రోజు వనపర్తి టౌన్ ఖూ కి వచ్చి మోసం చేసిన తెలియని వ్యక్తి పై చట్టపరమైన చర్య తీసుకొన గలరని రిపోర్ట్ చేసినారు, సదరు వనపర్తి పోలీసు వారు ఈఎఖీ. ఔనీ: 341/2024 జ/బ 318 (4) ఃఔా, ూవఞ 66 (ఆ) ఎ ంఞబి ,
సదరు ముద్ర ఢ ధని లోని జీజూజూ ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఇట్టి ఫిర్యాదుల విచారణలో భాగంగా వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, శ్రీమతి, షికా గోయల్, ఆఅఖ గారి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ గిరిధర్,ఐ పి ఎస్ ., అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆూఖ శ్రీ ఔః. రత్నం , ూఎఖ శ్రీ రవి ప్రకాష్ , వనపర్తి అఎఖ కృష్ణ అయ్య , వనపర్తి టౌన్ ూఎఖ శ్రీహరి ప్రసాద్ , జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరియు జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి నిన్న అంటే తేదీ 5-1-2024 నాడు 35 మంది సైబర్ నేరస్తులను గుర్తించినారు, వారిలో ఈ క్రింది 7 మందిని ఆరెస్ట్ చేసినారు.

# విద్యార్థులు డ్రగ్స్ మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలి

**ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.**
**గోదావరిఖని ఏసీపి మడత రమేష్**



కమాన్ పూర్: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జూలపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి మడత రమేష్ మాట్లాడుతూ . . చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మధ్యతరగతి వారే చదువుతారని తల్లిదండ్రులను వేధించకుండా పాఠశాలకు కళాశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. యువత నేడు పెడదారిన పడుతుందని గంజాయి మద్యం ధూమపానానికి అలవాటు అవుతున్నారని అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు వారి తల్లిదండ్రులు ఇస్తే తండ్రి యొక్క లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని అన్నారు ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసి ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో తల్లిదండ్రులకు ఖర్చుతో కూడిన పని అని అన్నారు. చాలామంది విద్యార్థులు కళాశాలలకు రాకుండా బయట తిరక్కుండా చెడుగాలవాటులకు దగ్గరవుతున్నారని అటువంటి విద్యార్థులను గుర్తించి వారికి సరైన సమాధానం చెప్పడం జరుగుతుందని అన్నారు. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు రైతులు మరియు దినసరి కూలీలు చేసుకుంటూ మీ మిమ్ములను చదివించడం జరుగుతాయని అన్నారు. వారిని వేధించి ద్విచక్ర వాహనాలు ఇప్పించాలని కోరడం సరికాదని వారు కైకలి కూలి చేసి మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలకు మరియు మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లేపల్లి శంకర్ గౌడ్, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏ ఎస్ ఐ లు రహీం ఖలీల్ ఖాన్, మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చైనా మాంజాను స్వాధీనం చేసుకున్న సిద్దిపేట

సిద్దిపేట: 267 చైనా మాంజా బండల్స్ విలువ 1,19,700 సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ది మురళి బాలాజీ బుక్ డిపో సిద్దిపేట పట్టణం అతని పాత ఇల్లు పారుపల్లి స్ట్రీట్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా కలిగి ఉన్నాడని మరియు రహస్యంగా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లి పాత ఇంటిలో తనిఖీలు చేసి 267 చైనా మాంజా బండల్స్, అందాజ విలువ 1,19,700గలవి స్వాధీనం చేసుకుని సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు అప్పగించడం జరిగింది. సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ. గ్రామాలలో పట్టణాలలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్ల పై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయి. మరియు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, కలిగి ఉన్న, సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# భద్రత మీ జీవితానికి సురక్ష...

**- ప్రమాదారహిత కమీషనరేట్ గా మార్పుకు అందరం సహకరించాలి**
**- రోడ్డు భద్రత నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలి:**
**- పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**
**- రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కమిషనరేట్ లో 5ఐ రన్**



గోదావరిఖని : ప్రమాద రహిత కమిషనరేట్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో 5కే రన్ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సీఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సిపి అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి 5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించి పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5ఐ రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలనీ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారు, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారు. తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి గారు తెలిపారు.
5ఐ రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్ద పెల్లి ఏసిపి జి కృష్ణ, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏ సి పి లు ప్రతాప్, సుందర్రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ, లు కమిషనర్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జస్‌ప్రీత్ బుమ్రా.. టీమిండియాకు పనికిరాడు: మాజీ క్రికెటర్

ఆస్ట్రేలియా పర్యటనలో అసాధారణ బౌలింగ్‌తో ఒంటరి పోరాటం చేసిన టీమిండియా స్టార్ జస్‌ప్రీత్ బుమ్రాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తుంటే.. మాజీ క్రికెటర్ బల్వీందర్ సంధు మాత్రం అతన్ని ఘాటుగా విమర్శించారు.
ఒక రోజుకు 15 ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేకపోతున్న బుమ్రా.. టీమిండియాకు పనికిరాడని అభిప్రాయపడ్డారు.
వర్క్ లోడ్ మేనేజ్ మెంట్ థియరీ అనేది పనికిరానిదని, ఈ పద్దతిని తాను అస్సలు అంగీకరించనని తెలిపారు. ఒక రోజుకు కనీసం 20 ఓవర్లు బౌలింగ్ చేయడం పెద్ద కష్టమేమి కాదని, ఒకవేళ అలా వేయలేకపోతే టీమిండియాకు ఆడటం దండగా అన్నాడు.
బుమ్రా ఫిట్‌నెస్‌తో సమస్య..
బౌలింగ్‌లో బుమ్రాకు తిరుగులేదనే చెప్పాలి. అతడి బౌలింగ్ కు వంక పెట్టనక్కర్లేదు. ప్రస్తుత వరల్డ్ క్రికెట్‌లో అతడు కీలక బౌలర్ గా రాణిస్తున్నాడు. కెప్టెన్‌గానూ కొన్ని మ్యాచులతో తానేంటో నిరూపించుకున్నాడు. అయితే వచ్చిన సమస్యల్లా బుమ్రా ఫిట్‌నెస్‌తోనే. ఎందుకంటే అతడు నిత్యం గాయాలతో సావాసం చేస్తుంటాడు.
వైవిధ్యమైన బౌలింగ్ శైలి వల్ల ఈ పేసుగుర్రం ఎప్పుడు గాయపడతాడో చెప్పలేని పరిస్థితి. ఇటీవలే సిడ్నీ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేస్తూ గాయపడిన అతడు, పూర్తిగా ఎప్పటికీ కోలుకుంటాడో స్పష్టత లేదు. ఇప్పటికే బ్యాక్ సర్జరీ చేయించుకున్న బుమ్రా కెరీర్‌ను ఎక్కువ కాలం కొనసాగించాలంటే, ఎంతో జాగ్రత్తగా ఉండటం అవసరం.
అందుకే అతడిపై ఎక్కువ పని భారం వేయకుండా అవసరమైన మ్యాచులకు మాత్రమే ఆడిపించేలా బీసీసీఐ నిర్ణయం తీసుకుంది.




దీంతో ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ముందు జాగ్రత్తగా, అతడిని ఇంగ్లాండ్ తో జరగబోయే వైట్ బాల్ సిరీస్ కు విశ్రాంతినిచ్చినట్లు కూడా వార్తలు వస్తున్నాయి.
రోజుకు 15 ఓవర్లు వేసాడా..?
ఈ నేపథ్యంలోనే వర్క్ లోడ్ మేనేజ్ మెంట్ థియరీపై మాజీ క్రికెటర్ బల్వీందర్ సింగ్ సంధు విమర్శలు చేశారు. ఒక రోజులో డిఫరెంట్ స్పెల్స్ లో, 15 ఓవర్లు బౌలింగ్ చేయడం పెద్ద కష్టమేమి కాదని అన్నారు. "వర్క్ లోడా?. అతడు (బుమ్రా) ఎన్ని ఓవర్లు బౌలింగ్ చేశాడు. 150 ఓవర్లు వేసి ఉంటాడా?, ఓ ఐదు మ్యాచులు లేదా 9 ఇన్నింగ్స్ ఆడాడా? కనీసం అతడు ఒక రోజులో 15కు పైగా ఓవర్లు కూడా సరిగ్గా చేయలేదు. ఒకరోజులో 15 ఓవర్లు చేయడం పెద్ద కష్టమేమి కాదు. మీరేమి వరుసగా ఐదు రోజులు (ఓ టెస్ట్ మ్యాచ్) కూడా బౌలింగ్ చేయట్లేదు. అతడు కేవలం మూడు లేదా నాలుగు స్పెల్స్ మాత్రమే బౌలింగ్ చేస్తున్నాడు.

# గంభీర్.. ధోనీ పేరు చెప్పేందుకు సిగ్గుండాలి!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌లకు ధోనీ గురించి మాట్లాడే అర్హత లేదని అభిమానులు అంటున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాజయానికి గంభీర్, రోహిత్ వ్యూహాత్మక తప్పిదాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జట్టు విజయానికి కావాల్సిన వ్యూహాలు రచించడంలో ధోనీ తర్వాతే ఎవరైనా అని గుర్తు చేసుకుంటున్నారు.
ఇక గౌతమ్ గంభీర్‌కు ధోనీపై చాలా కోపం ఉంది. చాలా సందర్భాల్లో అతను ఈ విషయాన్ని బయటపెట్టాడు. టీ20 ప్రపంచకప్ 2007, వన్డే ప్రపంచకప్ 2011 విజయాల్లో తనకు దక్కాల్సిన క్రెడిట్ ధోనీకి దక్కిందనే కోపం గంభీర్‌కు ఉంది. అంతేకాకుండా తుది జట్టులో అవకాశాలు ఇవ్వకుండా టీమిండియాకు దూరం చేశాడని మనసులో పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అవకాశం దొరికినప్పుడల్లా ధోనీపై విమర్శలు గుప్పించాడు. మరోవైపు రోహిత్ శర్మకు మాత్రం ధోనీనే అవకాశం ఇచ్చాడు.
మిడిలార్డర్‌లో ఆడే రోహిత్‌కు ఓపెనర్‌గా అవకాశం ఇచ్చాడు. దాంతో అతను స్టార్ క్రికెటర్‌గా.. కెప్టెన్‌గా ఎదిగాడు. అయితే ఈ ఇద్దరికి ధోనీ స్థాయి ప్లానింగ్ వ్యూహం లేదని మహీ ఫ్యాన్స్ విమర్శలు గుప్పిస్తున్నారు. ఇందుకు ఓ సందర్భాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. 2008లో ఆస్ట్రేలియా వేదికగా జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లో టీమిండియా విజేతగా నిలిచింది. అయితే ఈ టోర్నీ భారత్ గెలవడం వెనుక ధోనీ మైండ్ గేమ్ ఉంది. ఆ సమయంలో టీమిండియా కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ఆస్ట్రేలియాతో నాలుగో మ్యాచ్‌లో టీమిండియా విజయం ముంగిట నిలవగా.. క్రీజులో ఉన్న ధోనీ డ్రెస్సింగ్ రూమ్‌కు ఓ సందేశాన్ని పంపించాడు. ఈ విజయాన్ని ఎవరూ సెలెబ్రేట్ చేసుకోవద్దని, అందరూ ప్రశాంతంగా ఉండాలని చెప్పాడు. ఆ సమయంలో రికీ పాంటింగ్ సారథ్యంలోని ఆస్ట్రేలియా జట్టు నెంబర్ వన్ జట్టుగా కొనసాగుతోంది. ఆ సమయంలో ఆసీస్‌కు




పరాజయం ఎదురైతే ప్రత్యర్థి లక్కీగా గెలిచిందనే భావన ఆ జట్టుకు ఉండేది. తదుపరి మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించి విజయం సాధించేవారు. ఈ విషయాన్ని గ్రహించిన ధోనీ.. ఎలాంటి సంబరాలు చేసుకోకుండా జట్టును ప్రశాంతంగా ఉంచాడు. ఆసీస్‌ను కవ్వించలేదు. దాంతో తదుపరి మ్యాచ్‌లోనూ ఆసీస్‌పై విజయం సాధించి జట్టును విజేతగా నిలబెట్టాడు. అయితే తాజా ఆసీస్ పర్యటనలో రోహిత్, గంభీర్, కోహ్లీలు ఫాలో ఆన్ తప్పించుకుంటే మ్యాచ్ గెలిచిందనే రీతిలో సంబరాలు చేసుకున్నారు. టెయిలెండర్ల సాయంతో ఫాలో అన్ తప్పించుకున్న భారత్ సంబరాలు చేసుకోవడం ద్వారా తమ జట్టు ఎంత బలహీనంగా ఉందనే విషయాన్ని ప్రత్యర్థికి తెలియజేశారు. తమ చర్యతో ఆసీస్ జట్టు ఆత్మవిశ్వాసాన్ని మరింత రెట్టింపు చేశారు.
అయితే ఆసీస్ బలపడుతుందని రోహిత్, గంభీర్ అంచనా వేయలేకపోయారు. చివరకు సిరీస్‌ను 1-3తో కోల్పోయి మూల్యం చెల్లించుకున్నారు. ఈ క్రమంలోనే వ్యూహాలు, ఆలోచన విధానంలో ధోనీకి ఎవరూ సరితూగలేరని అతని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ధోనీ పేరు పలకడానికి కూడా రోహిత్, గంభీర్ అనర్హులని కామెంట్ చేస్తున్నారు.

# శుభ్‌మన్ గిల్ కంటే వారు ఎంతో నయం..

## సెలెక్టర్లపై మాజీ క్రికెటర్ ఫైర్!

టీమిండియా యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌పై మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు గుప్పించాడు. గిల్ ఓవర్‌రేటెడ్ ప్లేయర్ అని అభిప్రాయపడ్డాడు.
భారత జట్టులో శుభ్‌మన్ గిల్‌కు చోటు దండుగని, అతని కంటే ప్రతిభావంతమైన ఆటగాళ్లు ఉన్నా సెలెక్టర్లు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు.
ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఐదు ఇన్నింగ్స్‌ల్లో అతను 93 పరుగులు మాత్రమే చేశాడు. సొంతగడ్డపై మెరుగైన ప్రదర్శన చేస్తున్న గిల్.. ఓవర్‌సీస్ కండీషన్స్‌లో మాత్రం రాణించలేకపోతున్నాడు.
ఆస్ట్రేలియాతో ఐదో టెస్ట్‌లో గిల్ కోసం రోహిత్ శర్మ జట్టు నుంచి తప్పుకున్నాడు. కానీ గిల్ మాత్రం రెండు ఇన్నింగ్స్‌ల్లో నిర్లక్ష్యపు షాట్లతో పెవిలియన్ చేరాడు. గిల్‌తో పాటు ఇతర బ్యాటర్లు కూడా విఫలమవడంతో ఈ సిరీస్‌ను భారత్ 1-3తో ఆసీస్‌కు కోల్పోయింది. ఈ ఘోర పరాజయంతో టీమిండియాపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
ఈ క్రమంలోనే శుభ్‌మన్ గిల్ ప్రదర్శనపై మాట్లాడిన 1983 ప్రపంచకప్ విన్నర్ కృష్ణమాచారి శ్రీకాంత్.. ఘాటు వ్యాఖ్యలు చేశాడు. శుభ్‌మన్ గిల్ కంటే సూర్యకుమార్ యాదవ్, రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్ ఎంతో నయమని అభిప్రాయపడ్డాడు.
'శుభ్‌మన్ గిల్ ఓవర్ రేటెడ్ క్రికెటర్. అతనికి అంత సీన్ లేదని నేను



ఎప్పుడో చెప్పాను. కానీ, ఎవరూ నా మాట పట్టించుకోలేదు. శుభ్‌మన్ గిల్‌కు వరుసగా అవకాశాలు ఇచ్చినట్లు సూర్యకుమార్ యాదవ్‌కు ఇచ్చినా అతను గొప్ప టెస్ట్ ప్లేయర్ అయ్యేవాడు. సూర్యకు టెస్ట్‌ల్లో శుభారంభం దక్కలేదు. కానీ అతని బ్యాటింగ్‌లో టెక్నిక్, వినూత్నమైన షాట్స్ ఉన్నాయి. మరోవైపు టీమిండియా మేనేజ్‌మెంట్, సెలెక్టర్లు సూర్యపై వైట్‌బాల్ స్పెషలిస్ట్ అనే ముద్ర వేశారు.
సెలెక్టర్లు ప్రతిభ ఉన్న ఆటగాళ్లపై ఫోకస్ పెట్టాలి. దేశవాళీ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో రుతురాజ్ గైక్వాడ్ నిలకడగా రాణిస్తున్నాడు. టన్నుల కొద్దీ పరుగులు చేస్తున్నాడు. సాయి సుదర్శన్ భారత్- ఏ తరపున కూడా రాణిస్తున్నాడు. కానీ సెలెక్టర్లు వీరిని పట్టించుకోవడం లేదు. ఇలాంటి యువ ప్లేయర్లకు అవకాశాలు ఇవ్వకుండా శుభ్‌మన్ గిల్‌కే వరుసగా అవకాశాలిస్తున్నారు.'అని క్రిష్ శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

# రోహిత్ శర్మ వైఫల్యం.. బీసీసీఐ కీలక నిర్ణయం!


టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భవితవ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆదివారం(జనవరి 12) జరగబోయే బీసీసీఐ కార్యవర్గ ప్రత్యేక సమావేశంలో హిట్‌మ్యాన్ భవితవ్యంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది.
ప్రస్తుతం రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బ్యాటర్‌గా.. కెప్టెన్‌గా తీవ్రంగా నిరాశపరిచాడు. దాంతో ఈ సిరీస్‌ను టీమిండియా 1-3తో ఆసీస్‌కు కోల్పోయింది. పేలవ ఫామ్‌తో సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్ట్‌కు రోహిత్ దూరంగా ఉన్నాడు. దాంతో అతను రిటైర్మెంట్ ప్రకటించేందుకు సిద్దమైనట్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ ప్రచారాన్ని రోహిత్ ఖండించాడు. తాను రిటైర్ అవ్వలేదని, జట్టు ప్రయోజనాల కోసం తుది జట్టు నుంచి తప్పుకున్నానని స్పష్టం చేశాడు.
ప్రస్తుతం రిటైర్మెంట్‌పై ఆలోచన లేదన్నాడు. రోహిత్ క్లారిటీ ఇచ్చినా అతని భవితవ్యంపై సస్పెన్స్ కొనసాగుతోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ వైఫల్యం నేపథ్యంలో బీసీసీఐ, సెలక్షన్ కమిటీ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న రోహిత్ శర్మ.. ఇంకెన్నాళ్లు క్రికెట్‌లో కొనసాగుతాడు? అనే ప్రశ్నగా మారింది.
ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 6.2 యావరేజ్‌తో 31 పరుగులు మాత్రమే చేయగలిగాడు రోహిత్. ఆస్ట్రేలియాలో అత్యల్ప పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. అంతే కాకుండా సెప్టెంబరు 2024 నుంచి రోహిత్ ఆడిన.. చివరి ఎనిమిది టెస్టుల్లో కేవలం 164 పరుగులు మాత్రమే చేయగలిగాడు. వాటిలో ఒక అర్ధ సెంచరీ




మాత్రమే ఉంది.
బీసీసీఐ సెక్రటరీగా దేవజిత్ సైకియా, ట్రెజరర్‌గా ప్రభ్‌తేజ్ భాటియా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఈ ఇద్దరూ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆదివారం బీసీసీఐ కార్యవర్గం ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ సమావేశంలో టీమిండియా టెస్ట్ ప్రదర్శనపై సమీక్ష జరపనున్నారు. అలాగే రోహిత్ శర్మ భవితవ్యంపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. జట్టు ఎంపిక విషయంలో కఠినంగా ఉండాలని, సీనియర్ల విషయంలో రెండో ఆలోచన చేయాల్సిన అవసరం లేదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను ఆదేశించినట్లు ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఓటమితో టీమిండియా.. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. అప్‌కమింగ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 జూలైలో ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌తో ప్రారంభం కానుంది. అప్పటి వరకు కుర్రాళ్లను రెడీ చేయాలని భారత సెలెక్టర్లు భావిస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# కోహ్లీ కొంపముంచిన కొత్త బంతి!

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో దారుణంగా విఫలమవడంతో అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
కోహ్లీని జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది. ఒకప్పుడు తన ఆటతో క్రికెట్ ప్రపంచాన్ని ఏలిన కోహ్లీ ఇప్పుడు.. పేలవ ఫామ్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.గతంలో కోహ్లీ కోసమే మ్యాచ్ చూసిన అభిమానులు..ఇప్పుడు అతను లేకుంటేనే బాగుంటుందంటున్నారు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో స్పిన్ బౌలింగ్ ఆడలేక వికెట్ పారేసుకున్న కోహ్లీ.. ఆసీస్ పర్యటనలో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలకు వెనుదిరిగాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో ఓ సెంచరీతో సాయంతో 190 పరుగులు చేసిన కోహ్లీ.. 8 సార్లు ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌కే ఔటయ్యాడు. కోహ్లీ క్రీజులోకి రాగానే ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌తో ఆసీస్ బౌలర్లు దాడికి దిగారు. కోహ్లీ సహనాన్ని పరీక్షించి అతన్ని బుట్టలో వేసుకున్నారు.
అయితే కోహ్లీ వైఫల్యానికి ప్రధాన కారణం కొత్త బంతి. కొత్త బంతితో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ లైన్‌లో వేసినప్పుడే కోహ్లీ ఔటయ్యాడు. పాత బంతితో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ లైన్‌లో వేసిన అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఓపెనర్ల వైఫల్యం కోహ్లీ కొంపముంచింది. కేఎల్ రాహుల్-యశస్వి జైస్వాల్ త్వరగా ఔటవ్వడంతో కోహ్లీ కొత్త బంతిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. న్యూబాల్‌తో స్వింగ్ రాబట్టిన ఆసీస్ బౌలర్లు.. ఊరించే బంతులతో కోహ్లీని బుట్టలో వేసుకున్నారు.
పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు కేఎల్ రాహుల్-యశస్వి జైస్వాల్ అద్భుతంగా ఆడారు. బంతి పాతబడే వరకు క్రీజులో ఉండి భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కోహ్లీ తనదైన శైలిలో బ్యాటింగ్ చేసి సెంచరీ కొట్టాడు. కానీ రెండో టెస్ట్ నుంచి ఆఖరి టెస్ట్ వరకు ఓపెనర్లు, ఫస్ట్ డౌన్ బ్యాటర్ విఫలమవడంతో




కోహ్లీ కొత్త బంతిని ఎదుర్కోవాల్సి వచ్చింది.
దాంతో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌ను కవర్ డ్రైవ్ కొట్టాలనే ఉద్దేశంతో వికెట్ పారేసుకున్నాడు. కొత్త బంతిని ఎదుర్కోవడం కోహ్లీకి సమస్యగా మారింది. అంతర్జాతీయ క్రికెట్‌లో టన్నుల కొద్దీ పరుగులు చేసిన కోహ్లీ.. తన షాట్లను అప్‌డేట్ చేసుకోలేకపోయాడు. స్వీప్, రివర్స్ స్వీప్, ర్యాంప్ షాట్స్ ఆడలేక వికెట్లు పారేసుకుంటున్నాడు. తన ట్రేడ్ మార్క్ షాట్ అయిన కవర్ డ్రైవ్ ఆడబోయి మూల్యం చెల్లించుకుంటున్నాడు. ఇప్పటికైనా కోహ్లీ తన షాట్స్‌ను మార్చుకొని అప్‌డేట్ కావాలని క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు.కోహ్లీ కొత్త బంతితో ఇబ్బంది పడుతున్నాడనే విషయాన్ని చతేశ్వర్ పుజారా రెండో టెస్ట్ అనంతరమే చెప్పాడు. 'ఓపెనర్ల వైఫల్యం వల్ల కోహ్లీకి కొత్త బంతిని ఆడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొత్త బంతిని ఆడినప్పుడల్లా విరాట్ కోహ్లీ ఔటయ్యాడు. పెర్త్‌లో పాత బంతిని ఎదుర్కొన్నప్పుడు సెంచరీ చేశాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ కంటే కొత్త బంతి కోహ్లీకి బలహీనతగా మారింది.'అని రెండో టెస్ట్ అనంతరమే పుజారా చెప్పాడు. కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ విషయాన్ని గ్రహించలేకపోయింది.

# గంభీర్.. వారిని జట్టు నుంచి తప్పించు: పాక్ మాజీ క్రికెటర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ కీలక సలహా ఇచ్చాడు. జట్టులో స్టార్ కల్చర్‌కు తెరదించాలని సూచించాడు. క్రికెట్‌ను గౌరవించని ఆటగాళ్లకు వీడ్కోలు పలకాలని, ఈ విషయంలో పాకిస్థాన్ హెడ్ కోచ్ అకీబ్ జావెద్‌ను అనుసరించాలని బసిత్ అలీ సలహా ఇచ్చాడు. టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా దారుణ ప్రదర్శన నేపథ్యంలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జట్టును ప్రక్షాళన చేయాలని, సీనియర్లకు వీడ్కోలు పలికి యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది.
పాకిస్థాన్ జట్టు కూడా ఆ మధ్య వరుస ఓటములతో తీవ్రంగా ఇబ్బంది పడింది. అయితే గతేడాది ఇంగ్లాండ్ లో జరిగిన హోమ్ టెస్ట్ సిరీస్ లో పాకిస్థాన్ తిరిగి పంజుకుంది. ఆ సిరీస్ ను 2-1 తేడాతో గెలుచుకుని బౌన్స్ బ్యాక్ ఇచ్చింది.
అయితే ఈ సిరీస్ లో మొదటగా ఓపెనింగ్ మ్యాచ్ లో పరాజయాన్ని అందుకుంది పాకిస్థాన్. ఆ సమయంలో పాకిస్థాన్ హెడ్ కోచ్ అకీబ్ జావెద్ మిగతా మ్యాచ్ ల కోసం జట్టు ప్రక్షాళన చేశాడు. ముఖ్యంగా జట్టులోని బాబర్ అజామ్ లాంటి స్టార్ ప్లేయర్స్ ను పక్కన పెట్టాడు. అందుకే ఈ సిరీస్ లో పాకిస్థాన్ విజయం సాధించిందని బసిత్ అలీ తన యూట్యూబ్ ఛానల్ లో పేర్కొన్నాడు. 'అకీబ్ జావెద్ ఫిలాసఫీని




అడాప్ట్ చేసుకోవడానికి గౌతమ్ గంభీర్ కు ఇదే సరైన సమయం. క్రికెట్ ను గౌరవించండి. ఎవరైతే క్రికెట్ ను గౌరవించరో, వాళ్లను జట్టు నుంచి తొలిగించండి. టాటా బైబై. ఇదే నా సందేశం. అకీబ్ పాకిస్థాన్ జట్టులో సూపర్ స్టార్ కల్చర్ కు ముగింపు పలికాడు. 'జట్టులో నేనే ముఖ్యమైనవాడిని, కీలకమైన ఆటగాడిని' అని అనుకునేవారికి అకీబ్ ఒకటే మాట చెప్పాడు. 'అది నీ భ్రమ. ఇక్కడ అందరూ ఒక్కటే' అని వాళ్లతో అన్నాడు." గంభీర్ కూడా ఆటగాళ్ల పట్ల ఇలానే కఠినంగా వ్యవహరించాలి'అని బసిత్ అలీ గంభీర్ కు అడ్వైస్ ఇచ్చాడు.

# కోహ్లీ, రోహిత్‌ను విమర్శించడం అన్యాయం: యువరాజ్ సింగ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలకు మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ అండగా నిలిచాడు. టీమిండియా ఓటమికి వారిని నిందిస్తూ విమర్శించడం సరికాదని, గతంలో వారు అద్భుత విజయాలు అందించారని తెలిపాడు. ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన పరాజయం కంటే న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్ అవ్వడం తనను బాధించిందని తెలిపాడు. ఇక సొంతగడ్డపై ఊహించని రీతిలో 0-3తో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియాలో బోర్డర్- గావస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో కోహ్లీ, రోహిత్‌లపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే యువరాజ్ సింగ్ ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లకు మద్దతుగా నిలిచాడు. 'గత ఐదారేళ్లలో టీమిండియా ఏం సాధించిందో చూశాం.

# 'ధోనీ వల్లే కోహ్లీ స్వార్థపరుడిగా మారాడు'

టెస్ట్ క్రికెట్‌లో పేలవ ప్రదర్శన కనబరుస్తున్న టీమిండియాపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా..
ఆస్ట్రేలియా పర్యటనలో 1-3తో ఘోర పరాజయం చవిచూసింది. 10 ఏళ్ల తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసీస్‌కు కోల్పోయింది. ఈ సిరీస్‌లో భారత బ్యాటర్ల వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యారు. రోహిత్ శర్మ 5 ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు చేస్తే.. విరాట్ కోహ్లీ 9 ఇన్నింగ్స్‌ల్లో 190 పరుగులే చేశాడు. విరాట్ కోహ్లీ 8 సార్లు ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌కే వెనుదిరగడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఇద్దరు ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతోంది.
కోహ్లీ.. చరిత్ర సృష్టించాడు
అయితే విరాట్ కోహ్లీని విమర్శిస్తున్న వారంత గతంలో అతను సాధించిన విజయాలను గుర్తు చేసుకోవాలని అతని ఫ్యాన్స్ గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం పేలవ ప్రదర్శన కనబరుస్తున్న కోహ్లీనే 6 ఏళ్ల క్రితం ఆసీస్ గడ్డపై చారిత్రాత్మక విజయాన్ని అందించాడని విమర్శకులకు చురకలంటిస్తున్నారు. సరిగ్గా 6 ఏళ్ల క్రితం ఇదే రోజు(2019లో జనవరి 7) విరాట్ కోహ్లీ సారథ్యంలోని టీమిండియా ఆసీస్ గడ్డపై 2-1 తేడాతో టెస్ట్ సిరీస్ గెలిచి సరికొత్త చరిత్రను లిఖించింది.
71 ఏళ్ల నిరీక్షణకు తెరదించింది. 1947 నుంచి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్న టీమిండియా 2018-19 పర్యటన వరకు ఒక్కసారి కూడా సిరీస్ గెలవలేదు. కానీ కోహ్లీ అసాధారణ కెప్టెన్సీతో పాటు చతేశ్వర్ పుజారా, రిషభ్ పంత్ సూపర్ బ్యాటింగ్.. బుమ్రా, షమీ, ఇషాంత్ శర్మ సెన్సేషనల్ బౌలింగ్‌తో చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. ఆసీస్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా నిలిచింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**